# అర్ధాంగులు

అర్ధాంగి అంటే భార్య అని అందరికీ తెలిసిన విషయమే. తెలియాల్సిందల్లా 'అర్ధాంగుల' గురించి.

మా ఇంటి పక్కవాటాలోకి ఓ నడివయసు దంపతులు వచ్చారు. పిల్లాజెల్లా ఎవరూ లేరు కాబోలు... ఎప్పుడూ ఒకర్ని ఒకరు విడువకుండా, అంటిపెట్టుకుని తిరిగేవారు.

బస్తీ మామూలు ప్రకారం – పక్కింటి విషయాలు ఎవరూ పట్టించుకోము కాబట్టి నా అంతట నేనుగా వెళ్లి పరిచయం చేసుకోలేదు. కానీ ఓ కంట వాళ్లని గమనిస్తూనే ఉన్నాను.

మా ఆవిడ రెండు కళ్లతోను గమనిస్తోందన్న సంగతి ఆ సాయంత్రమే తెలిసింది.

"ఏమండోయ్... గమనించారా?" అంది రహస్యంగా.



“ఏమిటోయ్ అదీ?” అన్నాను ఆశ్చర్యంగా.

“వాళ్ళు ఒకరినొకరు ఏమండీ అని పిలుచుకుంటున్నారు...” అంది ఆశ్చర్యంగా బుగ్గలు నొక్కుకుంటూ.

“ఇంతకీ ఎవరు వాళ్లు?” అన్నాను అయోమయంగా చూస్తూ.

“ఊ... మీకెప్పుడూ పరధ్యానమే! అదేనండీ... మన పక్కింట్లోకి కొత్తగా వచ్చిన దంపతులు లేరూ... వాళ్లు!”

‘అమ్మ నాపెళ్లమా... నువ్వు కళ్లకేగాక చెవులక్కూడా పని పెట్టావన్నమాట’ – అని మనసులో అనుకుని, పైకి తేలిగ్గా చప్పరిస్తూ “ఆ... అదేమంత వింతలే? వాళ్లు రాజులై ఉంటారు” అన్నాను.

ఆవిడ “రాజులా గాజులా! వాళ్లు మనలాంటి మధ్య తరగతి వాళ్లే...” అంది నా ఊహని కొట్టిపారేస్తూ.

“రాజులందరూ కోటీశ్వరులని ఎందుకనుకోవాలి? ఒకప్పుడు బాగా బతికిన వాళ్లై ఉంటారు...”

“అబ్బే... వాళ్లలా కనబడ్డంలా...”

“అయితే... యింతకీ ఏమంటావు?” విసుగ్గా అడిగాను.

“ఏమంటాను? వాళ్ల వెనక ఏదో కథ ఉందంటాను...”

“ఏదో కథ అంటే?”

“అదే... దాంపత్య బంధం కాని మరో బంధం...”

“అంటే అక్రమ సంబంధమా?”

“దానికి మీరేం పేరు పెడతారో మీ యిష్టం! కాకపోతే, నేను పుట్టి బుద్ధెరిగాక పెళ్లాన్ని ఏమండీ... అనే మొగుడ్ని యిదే చూట్టం”

“మనం చూడనంత మాత్రాన ప్రపంచంలో అలాంటివి లేవూ అనుకోవటం అహంకారం అవుతుంది...”

“సరే మనిద్దరం పందెం వేసుకుందాం...”

“ఏమిటది?”

“వాళ్లిద్దరూ భార్యాభర్తలు కాదని నేను... అవునని మీరు... గెలిచిన వాళ్లకి ఓడినవాళ్లు వెయ్యి రూపాయిలిచ్చుకోవాలి...”

“నేనీ పందేనికి వప్పుకోను...”

“ఎందుకని?”

“వాళ్లిద్దరూ భార్యాభర్తలు అవునో కాదో పరిశోధించి తెలుసుకోవాల్సిన అవసరం మనకేమిటి? అందుకు వెయ్యి రూపాయల పందెం కూడా ఎందుకు?”

“అవసరం ఉంది.”

“ఏమిటో చెప్పు...”

“వాళ్లిద్దరూ భార్యాభర్తల్లా నటిస్తూ అక్రమ సంబంధం కలిగి ఉన్నారనుకోండి... ఆ విషయం బయట పడ్డరోజున లోకాలిటీలో అందరి కళ్లూ యిటు వైపే ఉంటాయి. మన అందరి వంకా అనుమానంగా చూట్టం మొదలెడతారు – కొందరు యిటువైపు ఆడవాళ్లతో అసభ్యంగా కూడా ప్రవర్తించవచ్చు...”

“అలా ప్రవర్తిస్తే ఎందుకూరుకుంటాం?”

“జరగాల్సిందేదో జరిగాక మనం చేయగల్గింది ఎక్కువ ఉండదు...”

**కేఆర్టీ**

"కాబట్టి...?!"

"ముందు జాగ్రత్త పడటం మంచిది..."

"సరే - నువ్వింతగా చెబుతున్నావు గనుక, వాళ్లెవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాను. కానీ అందుకోసం పందెం మాత్రం వప్పుకోను..."

"సరే - మీ ప్రయత్నం మీరు చేయండి. నా ప్రయత్నం నేను చేస్తాను..."

"అలా అన్నావ్ బావుంది..."

అంతటితో ఆ చర్చ ముగిసింది కానీ నాకు కొత్త సమస్య ఎదురయింది. పక్కింటి పెద్ద మనిషితో ఎలా మాటలు కలపటమా అని... ఎలాగైతేనేం ఒకరోజున అవకాశం రానే వచ్చింది.

"మాస్టారూ!" అని పిలిచాడు ఒకరోజు ఉదయం ఆయన.

నేను వెంటనే ప్రసన్నంగా మొహం పెట్టి "చెప్పండి సార్" అన్నాను.

"మీకెవరయినా ఎలక్ట్రీషియన్ తెలుసా?" అనడిగాడు.

"ఇంట్లో ఏదైనా రిపేరుకొచ్చిందా?"

"అవున్సార్. ఫ్యాను తిరగటం లేదు..." అన్నాడు యిబ్బందిగా చూస్తూ.

"నాకు కొద్దిగా మెకానిజం తెలుసు - నేను చూస్తానుండండి" అంటూ వాళ్ల వాటాలోకి అడుగుపెట్టాను. ఫ్యాను పరీక్ష చేసాను. 'కెపాసిటర్' పోయింది. ఆ విషయం చెప్పాను.

"మరెలా?!" అన్నాడాయన నిస్సహాయంగా.

"మరేం ఫర్వాలేదు. సాయంత్రం వచ్చేటప్పుడు కొనుక్కురండి. నేను బాగుచేస్తాను..." అని కాగితం మీద 'కెపాసిటర్' వివరం రాసియిచ్చాను.

## విజయవాడలో తెలుగు రచయితల మహాసభలు

అక్టోబర్ 27,28,29 తేదీలలో విజయవాడలో తెలుగు రచయితల మహాసభలు జరుగనున్నాయి. కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ సభలలో దేశం నలుమూలల నుంచీ లబ్ధప్రతిష్ఠులైన రచయితలు, విమర్శకులూ పాల్గొననున్నారు. సభల ప్రసంగాలతో కూడిన 50 ఏళ్ల సాహిత్య సమీక్ష గ్రంథాన్ని ఈ సందర్భంగా ప్రచురించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల సందర్భంగా 50 ఏళ్ల ఆధునిక తెలుగు సాహిత్య సమీక్షా సమావేశాలుగా ఈ సభలు జరుగనున్నట్లు కృష్ణాజిల్లా రచయితల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి. పూర్ణచంద్‌లు తెలియజేసారు. వస్తువు, రూపం, భాష, నిబద్ధత, ప్రచురణ, ప్రభావం అనే ఆరు అంశాల మీద సదస్సులు జరుగుతాయని వారు తెలిపారు.

సభల నిర్వహణ నిమిత్తం శ్రీ కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి ఆధ్వర్యంలో ఒక సన్నాహక సంఘం ఏర్పాటయింది. వివరాలకు 99852 52616, 94401 72642, 94415 18715 లలో సంప్రదించవచ్చు.

"థాంక్స్" చెప్పాడు. నేను మందహాసంతో "దాన్దేముందండీ" అంటూ వచ్చేసాను. అలా మొదలయిన పరిచయం స్నేహంగా మారింది. ఆ కుటుంబంతో నేను సన్నిహితంగా మెలగటం మా ఆవిడకి కంపరంగా ఉంది.

"విషయం కనుక్కోమంటే అలా అతుక్కు పోయారేమిటీ?" అంది చిరాకుగా.

"అతుక్కుపోలేదు, యిరుక్కుపోలేదు! అయి నా నువ్వుచెప్పిన విషయం నిర్ధారించటం అంత తేలికా? ఎంతో సున్నితమైనది. కాబట్టి తొందర పాటు లేకుండా విషయం రాబట్టాలి" అన్నాను.

"ఏదో చేయండి" అంది విసుగ్గా.

ఇక్కడొక ముఖ్య విషయం మీకు చెప్పాలి.

ఈ కొద్దిరోజుల పరిచయంలో నాకు అర్ధ మయిన విషయాలు కొన్ని ఉన్నాయి. అవేమి టంటే – అతను ఆవిడని ఆరోప్రాణంగా చూసు కుంటాడు. ప్రతి పనిలోనూ సహాయం చేస్తాడు. విసుక్కోవటం, చిరాకుపడటం, పరుషంగా మా ట్లాడటం అనేవి అసలు లేనేలేవు. ఇద్దరి మొహా ల్లోనూ ఎప్పుడూ చల్లని మందహాసం కాపుర ముంటుంది.

అన్నిటికంటే అధికంగా చెప్పుకోవలసింది – వాళ్లు ఒకరినొకరు సగౌరవంగా సంబోధించు కోవటం!

ఇదే మా ఆవిడ అనుమానానికి మూల కారణం.

ఇంతకీ వాళ్లపేర్లు మీకు చెప్పలేదు కదూ?

ఆయన పేరు సుందరం, ఆవిడ పేరు సుం దరి. పేర్లు కూడా చక్కగా కలిసిపోయాయి. మనుషులు సుందరంగా లేకపోయినా, మన సులు సుందరంగా ఉన్నాయి. ఎప్పుడూ ఉల్లా సంగా, హుందాగా, ఆత్మీయంగా ఉంటారు.

**అయితే మాదే...**

ఈ బంతి మీదేనా? రోడ్డు మీద ఆడు తున్న పిల్లల్ని పిలిచి అడిగాడు ఆనందరావ్.

ఏం అంకుల్... మీ కిటికీ అద్దాలేమైనా పగిలాయా? అడిగాడు గుంపులోని ఓ కుర్రాడు.

లేదు... చెప్పాడు ఆనందరావు.

అయితే ఆ బంతి మాదే... కోరస్‌గా అరిచారు పిల్లలందరూ.

ఇంత మంచివాళ్లని సందేహించటం, వాళ్లమీద పరిశోధన చేయడం తప్పనిపించిం ది. వాళ్లు నిజంగా భార్యాభర్తలు అయినా కాక పోయినా, భార్యా భర్తల కంటే అన్యోన్యంగా ఉంటున్నారు. అంతకంటే సహజీవన సౌభా గ్యం మరేముంటుంది?

"మీ మేరేజ్‌డే ఎప్పుడు?" అనడిగాను. వాళ్లకో మంచి 'గిఫ్టు' యిద్దామని.

అతను నవ్వుతూ "మాది నిత్యకళ్యాణం" అన్నాడు.

"అదేమిటి?!" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును! మా పెళ్లి తిరుపతిలో జరిగింది. అప్పుడే నిర్ణయించుకున్నాం. శ్రీనివాసుడిలా నిత్యకళ్యాణభావనతో, జీవితంలో అన్నీ చెరిస గం పంచుకోవాలని, మొదటి పరిచయం నాటి గౌరవం, చివరి శ్వాస వరకూ కాపాడుకోవా లనీ..."

"మరి మీ పిల్లలు?"

"లేరు! ఆవిడ నాకు బిడ్డ. నేను ఆమెకు బిడ్డని. ఇదే మా జీవనవేదం" అన్నాడు.

నేను చేతులు జోడించాను. ●